వెన్నెల పిండార బోసినట్టుగా ఉంది. ప్రకృతి అంతా ఆ వెలుగులో తడిసిపోతోంది. ఇప్పటికి కరెంటుపోయి ఇరవై నిమిషాలవుతోంది. అందువల్ల వెన్నెల విజృంభణ మరింతగా కనబడుతోంది.

ఇంటి ముందున్న ఖాళీ ప్రదేశంలో క్రోటన్ మొక్కల మధ్యగా గడ్డిమీద తెల్లని ఆ వెన్నెల్లో పాలరాతి బొమ్మలా కూర్చుంది హిమజ. ఉండుండి వీస్తున్న అల్లరిగాలికి ఆమె ముంగురులు కదిలి నాట్యం చేస్తున్నాయి.

ఊరు మాటు మణిగింది. సర్వ జగత్తూ గాఢనిద్రలో మునిగి ఉంది. దూరంగా కనబడుతోన్న దేవాలయ గోపురం, అక్కడక్కడ ఠీవిగా తలెత్తి నిలుచున్నట్టున్న మేడలూ ఆ వెన్నెట్లో జలకాలాడుతున్నట్టు అనిపించాయి హిమజకి.

ఎంత బావుందీ ప్రకృతి?


చల్లని రాత్రి ఇంకా చల్లగా ఉంది. డిసెంబర్ నెల చివరిరోజులు కావడంతో చలి బాగానే ఉంది. అయినా హాయిగానే ఉంది హిమజకు. ఏదో వింత అనుభూతి. అనుభవాల జ్ఞాపకాలు మిగిల్చిన అనుభూతిని మరీ మరీ మదిలోకి మళ్లీ మళ్లీ జ్ఞాపకం చేసుకుంటోంది. మదిలో ఏదో అలజడి. చెవిలో ఎవరో గుసగుసలాడుతున్నట్టు అనిపిస్తోంది. ఎదలో ఏదో కదలిక. ఎవరో అజ్ఞాతవ్యక్తి తన ఎదని స్పృశిస్తున్న భావన. ఉలిక్కిపడి ఎదమీది పయ్యెద మీద చెయ్యి వేసుకుంది హిమజ కలవరపాటుతో. మెత్తని ఎద ఎత్తు స్పాంజిలా తగిలి మేను ఝల్లుమని శరీరంలో విద్యుత్తు ప్రవహించినట్లయి తలెత్తి ప్రకాశిస్తున్న చంద్రుడి కేసి చూసిందామె.

నవ్వుతున్నాడు చంద్రుడు. పక్కనే కాంతులీనుతున్న ఓ తారక. ఇప్పుడెలా వుందని తనని అడుగుతు న్నట్టున్నాడు ఆ వెన్నెల రేడు. హిమజకు సిగ్గుముంచుకువచ్చి దోసిలితో ముఖాన్ని దాచుకుని సుతారంగా వున్న వేళ్ల మధ్య నించి చందమామను దొంగ చూపు చూసింది. ఇంకా నవ్వుతూనే ఉన్నాడతను. ''నీలోని విరహం బాగా రగులుతోందా? '' అని అడుగుతున్నాడు.

చలికాలపు వెన్నెల రాత్రులు చిత్రంగా ఉంటాయి. గులు తీస్తోంది.

కానీ ఆ రాత్రివేళ ఆరు బయట హిమజ ఉన్న పరిస్థితి వేరు కదా! ఓ వైపు మగాడి స్పర్శ గురించి, తనని కరిగించుకునే తనవాడి కోసం మనసు, తనువు జంటగా ఒకేమాటగా పరితపించి పోతున్నాయి. విరహం వూపిరాడకుండా చేస్తోంది.

ఈ చల్లనివేళలో ఎంతమంది జంటగా ఒకరినొకరు పెనవేసుకుని పడుకుని ఉంటారో? ఎంతమంది తమ భర్తల ఎదమీద వాలిపోయి కలలు కంటూ



# దూరం

ప్రతాప రవిశంకర్

A అడల్ట్స్ ఓన్లీ కథ!

ఉంటారో?

కాని తను?

ఒంటరి...కాల్చుకు తింటున్న విరహానికి ఒంటిగా చిక్కిన ఎర.

హిమజకు దుఃఖం వచ్చినట్టుగా అనిపించి తనని తాను సంబాళించుకుంది.

ఆలోచనలు తనని చుట్టుముడుతూనే ఉన్నాయి.

ఒంటరిగా పడుకుంటే చలి చంపుకుని తింటోంది. జంటగా దుప్పట్లో దూరితే ఎక్కడికో పరు

కానీ వాటినుంచి తనని బయటపడెయ్యడానికి తన బిగి కౌగిలిలో మరింత బిగించి వేధించే విరహాన్ని ధైర్యంగా ఎదుర్కోవడానికి తన మనోహర్ ఏడీ? కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్నాడు.

ఇప్పుడు తనలాగే అతనూ వెన్నెల్లో ఆరుబయట కూర్చునో, గది కిటికీ దగ్గర నిల్చునో తననే తల్చుకుంటూ పెళ్లయిన రెండోనెల్లోనే తమిద్దరినీ విడదీసిన ఆ ట్రెయినింగ్‌ని తిట్టుకుంటూ తన తలపులతో కాలి

పోతూ ఉంటాడు.

అప్పుడు- ఇద్దరిదీ ఒకేస్థితి.

ఎంత విచిత్రమైన పరిస్థితి?

అక్కడ అబ్బాయి, ఇక్కడ అమ ...యి. తలు[పు] కుంటే మరీ మరీ వస్తోంది. నవ్వుకు ...ది కూడా.

ఆ రోజు మధ్యాహ్నం మనోహర్‌ని ... ఆ ఉత్తరం రాకుండా ఉన్నట్లయితే హిమజ మరీ ... తగా కోరిక ...తో వేగిపోయేది కాదేమో!

కానీ అతను ఉత్తరాన్ని రాశాడు.

మామూలు ఉత్తరమా అది? కా... ముమ్మా టికీ కాదు. కొత్తగా పెళ్లయిన జంట ... మనసుల్లో రగిలే కోర్కెల శృంగార భావాలకు అన...దం. దాదా పుగా ఇద్దరూ కలిసి ఆకాశపు అంచుల ...రకూ పయ నించిన తమ తొలి రాత్రిని తిరిగి తిరిగి ...నుభవించిన ట్టుగా ఆ ఉత్తరంలో రాశాడు మనోహ[ర్].

అతనికి కవిత్వం కూడా వచ్చునేమో ... చెప్పలేదు కానీ ఆ ఉత్తరం చదివాక వాస్తవభావ...కు మరింత వాస్తవాన్ని మేళవించి, రంగరించి రాసి... ఆ ఉత్తరం ఆమెలో సరస శృంగార ప్రకంపనలను ...లగజేసింది. మనసును స్థిమితంగా ఒక ఆలోచన మీ... నిలువనీయ లేదు. ఆ ఉత్తరం చదివి గాల్లో తేలిపో...ంది. అతను తన ఎదురుగా ఉన్నట్టుగానే, తనతో క...సి అదంతా చేస్తున్నట్టుగానే అనిపించింది.

సిగ్గు ముంచుకువచ్చింది హిమజ... ఆ ఉత్తరం గుర్తుకురాగానే-

ఇప్పుడు హిమజకు కొంచెం కూ... చలి తెలీటం లేదు. మామూలురోజుల్లో ...యితే ఇలా ఆరు బయట రెండు ని...షాలు నిల్చుంటే చలితో వణికిపోయేది. కానీ ...ప్పుడు చలి తెలీటం లేదు. విరహంతో రగి... వేడి చలిని తరుముతోంది. మరి ఈ విర...న్ని రగిల్చిన నాథుడు బాగా దూరం... ఉన్నాడు కదా!

ఇప్పుడు తనకేమిటి దారి?

విరహం కూడా సుఖమే కదా. అ... తను ఎప్పుడో విన్న పాట గుర్తుకు స్తోంది. నిజమేనేమో? తనకి సుఖం... ఉంది. కానీ ఎంతసేపు ఈ వూహాల ...ఖ మేనా? జ్ఞాపకాల ఆనందమేనా? ...ు. తనువు నిజమైన పొందులోని సుఖాన్ని ...రు కుంటోంది. భర్త సరసన చేరి అతడితో మేని పెనవేతలోని ఆనందాన్ని మరీ మరీ ...ాలం టోంది.

కానీ అంత దూరంలో ఉన్న అత...తో తను కలిసి పోవటం సాధ్యపడదు కదా? అం...కనేమో ఈ ఉత్తరాలు. రెండు తనువుల్ని బాహ...ాగా కలప కపోయినా ఇరు తనువుల మనసుల్ని ఓ...టిగా చేస్తు న్నాయి.

హిమజ కనులముందు మనోహ[ర్] రాసిన ఆ ఉత్తరం కదిలి దాంతో సిగ్గు ఉప్పెనలా ముంచుకొ చ్చింది. సరిగ్గా అప్పుడే కరెంట్ వచ్చింది.

వీధి దీపం వెలిగింది.

తన గదిలో ఫ్యాన్ తిరుగుతున్న చప్పుడు వినప డింది. అదేమిటో ఎంత చలిగా ఉన్నా ఫ్యాను తిరక్క పోతే తనకి నిద్రపట్టదు. తను ఒంటరిగా విరహ వేదన పడుతున్న సంగతి ఎవరికీ తెలియదు. అంత గాఢని ద్రలో మునిగిపోయి ఉన్నారు.

తిరిగి ఇంటిలోకి నడుస్తూ హిమజ వెనక్కి తిరిగి చూసింది. బయట వెలుగుతోన్న దీపాల వెలుతు రులో వెన్నెల వెలుగు తేలిపోయింది. తలుపులు మూసి కిటికీలోనుంచి చంద్రుడిని చూసిన ఆమెకు ఆయన ఇంకా నవ్వుతూనే కన్పించాడు.

స్విచ్ నొక్కింది. ట్యూబ్‌లైట్ వెలిగింది. గదినం తటినీ ఆత్రంగా ఆక్రమించుకుంది వెలుతురు.

బెడ్ మీద బోర్లా పడుకుని దిండు క్రిందనుంచి మనోహర్ రాసిన ఉత్తరాన్ని బయ టకి తీసింది. మడతలు విప్పింది. ఉత్తరంలో దస్తూరి చూడగానే హిమ జకు అదోలా అన్పిం చింది. తను ఆ ఉత్తరాన్ని చదు వుతూంటే అతను ఎక్కడో చాటుగా ఉండి చూస్తు న్నట్టు అనిపించింది.

అతడి దస్తూరి బావుంది. ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి అక్షరాలు. చదవడం మొదలుపెట్టింది.

★ ★ ★

కాలింగ్ బెల్ మ్రోగింది.

రాస్తున్న ఉత్తరాన్ని పక్కన పెట్టి తలుపు తెరిచిన హిమజకు ఎదురుగా మనోహర్ కనిపించాడు నవ్వుతూ. కలో నిజమో అర్థం కాలేదు. మొదట ఆశ్చ ర్యంతోనూ, తరువాత సంతోషంతోనూ మాట రాలేదు. రాత్రి పదకొండు గంటల వేళ హఠాత్తుగా ఊడిపడిన అల్లుడ్ని చూసి హిమజ తల్లీతండ్రీ ఆశ్చ ర్యంతో చూసి ''సెలవిచ్చారా?'' అని అడిగారు.

సిగ్గుపడుతూ నవ్వాడు మనోహర్ భార్యని చూస్తూ.

వాళ్ళకీ అర్థమై నవ్వుకుంటూ వెళ్లారు.

క్షణంలో అతను స్నానం చేశాక భోజనం చేయ మంది అత్తగారు. చేసి వచ్చానని అబద్ధం చెప్పాడు, హిమజతో తన భోజనాన్ని తల్చుకుంటూ.

హిమజ అడిగింది ఇంకా ఆశ్చర్యంతోనే ''ఎలా వచ్చారు?'' అని.

''ఒక్కరోజు సెలవొచ్చింది. నా అవస్థ గుర్తించిన మా ఆఫీసర్ ఇంకోరోజు ఎలాగో మేనేజ్ చేస్తాన న్నాడు. హైదరాబాద్ వరకూ ఫ్లయిట్‌లో వచ్చాను. తరువాత ఇక్కడికి రైలు. మళ్లీ తెల్లారి వెళ్లాలి.''

అప్పుడే ఏదో గుర్తుకువచ్చినట్టు ''చూడండి మీకు ఈ ఉత్తరం ఎలా రాస్తున్నానో'' అంటూ అప్ప టివరకూ తను రాస్తున్న శృంగార ఉత్తరాన్ని అతడికి చూపించబోయింది.

''హిమజా! ఇంకెందుకు ఈ ఉత్తరాల శృంగారం. ఇక ఈ రాత్రికి మనం ప్రత్యక్ష శృంగారంలోనే మునిగి తేలిపోదాం'' అంటూ భార్యని గట్టిగా కౌగలించుకున్నాడు మనోహర్. ☆



## బెంగాలీ నగ్మా

**సౌరవ్ గంగూలీతో ప్రేమాయణం విషయమై పాపులర్ అయిన నగ్మా ఇప్పుడు తన మకాంని కోల్‌కతాకి మార్చడం బాలీవుడ్ జనాల్లో చర్చనీయాంశం అయింది. ఇదే ప్రస్తా వన ఆమె దగ్గర తీసుకొస్తే అమాంతం గయ్యిమంది. 'నేను ప్రస్తుతం కోల్‌కతాలో బస చేస్తున్న మాట నిజమే. కానీ అంతా చెవులు కొరుక్కుంటున్నట్టు ఏ ప్రేమలూ దోమల కోసం నేను రాలేదు. ఓ బెంగాలీ సినిమాలో నటించడానికి వచ్చాను' అని తేల్చిపారేసింది. దక్షి ణాది సినిమాలన్నీ అయ్యాయి. హిందీ అయింది. ఇక బెంగాలీలో ట్రై చేస్తోందన్నమాట!**